రాష్ట్ర చరిత్రలో కొత్త అధ్యాయానికి నాంది

- ప్రజాసంకల్పయాత్ర ముగిసి నాలుగేళ్లు
- ఘనంగా వేడుకలు జరిపిన వైఎస్సార్ సీపీ శ్రేణులు

మదనపల్లె : వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రతిపక్షనేత హోదాలో ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు ప్రారంభించిన ప్రజాసంకల్ప యాత్ర రాష్ట్ర చరిత్రలో కొత్త అధ్యాయానికి నాంది పలికిందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. సోమవారం ప్రజాసంకల్పయాత్ర ముగిసి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని తట్టివారిపల్లె వద్ద మహానేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే నవాజ్‌బాషా ఏపీఎండీసీ చైర్‌పర్సన్ షమీంఅస్లాం, జెడ్పీటీసీ ఉదయ్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి, వైస్‌చైర్మన్ జింకాచలపతి, నూర్‌అజం తో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్‌చేశారు. జై జగన్, జైజై జగన్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవాజ్‌బాషా మాట్లాడుతూ.. దేశచరిత్రలో ఇప్పటివరకు మరెవ్వరూ చేయని విధంగా ఇడుపుల పాయ నుంచి ఇచ్ఛాపురం వరకు 3,648 కిలోమీటర్లు పాదయాత్ర చేసి ప్రజల కష్టాలు తెలుసుకున్న ఏకైక నాయకుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అంటూ కొనియాడారు. సుదీర్ఘ పాదయాత్ర తర్వాత కేవలం రెండుపేజీల మేనిఫెస్టోతో ఎన్నికల బరిలోకి దిగి, రాష్ట్ర చరిత్రలోనే 175కు 151 స్థానాలు కైవసం చేసుకున్న ఏకైక పార్టీగా వైఎస్సార్ సీపీ చరిత్ర సృష్టించిందన్నారు. అధికారం చేపట్టిన నాటి నుంచి నేటివరకు ప్రజాసంక్షేమమే ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదవాడికి అండగా నిలిచారన్నారు.



వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా, ఏపీఎండీసీ చైర్‌పర్సన్ షమీంఅస్లాం, మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి తదితరులు

ఆర్థిక ఇబ్బందులెదురైనా మొక్కవోని సంకల్పంతో కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లోనూ ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమంకు లోటు రానివ్వకుండా రాష్ట్రాన్ని సమర్థవంతంగా పాలించిన నాయకుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ దండుకృష్ణారెడ్డి, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ తట్టి శ్రీనివాసులురెడ్డి, వైస్‌చైర్మన్ గొడసాని వెంకటరమణ, వైస్ ఎంపీపీ పసుపులేటి రమణ, సర్పంచ్‌లు దండు కరుణాకర్‌రెడ్డి, శరత్‌రెడ్డి, వెంకటరమణ, ఆర్‌బీకే చైర్మన్ కత్తిరాజు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనం మెచ్చిన నాయకుడు జగన్

వాల్మీకిపురం: జనం మెచ్చిన నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని వాల్మీకిపురం సర్పంచ్ గంగులమ్మ అన్నారు. ప్రజాసంకల్పయాత్ర నాలుగేళ్లు పూర్తి అయిన సందర్భంగా సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం స్థానిక పంచాయతీ కార్యాలయంలో కేక్ కట్ చేసి, అందరికీ పంచిపెట్టి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు నీళ్లభాస్కర్, కేశవ రెడ్డి, అబ్దుల్ కలీమ్, నరసింహులు, మునిభాస్కర్, శ్రీధర్‌రాయల్, షాహెద్, చికెన్‌మస్తాన్, సైపుల్లా, ఇలియాజ్, అలీ, శివారెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కలకడలో..

కలకడ : ప్రజా సంకల్పయాత్ర లబ్ధి ఫలాలే నేడు రాష్ట్ర ప్రజలకు అందుతున్న నవరత్న పథకాలని ఎంపీపీ శ్రీదేవి, సింగిల్ విండో అధ్యక్షుడు కమలాకర్‌రెడ్డి అన్నారు. ప్రజాసంకల్ప యాత్ర పూర్తి చేసి నాలుగు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా సోమవారం కలకడ మండల పరిషత్ కార్యాలయంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోన సర్పంచ్ జల్లా రాజగోపాల్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఈశ్వర్‌నాయుడు, మండల కోఆప్షన్ సభ్యుడు ఇనాయతుల్లా, నాయకులు షావత్‌అల్లీఖాన్, మధుసూదన్‌రెడ్డి, కుమార్‌రాజ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంకల్ప యాత్రతో సరికొత్త చరిత్ర

కురబలకోట: ప్రజా సంకల్ప యాత్రతో సీఎం జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త చరిత్ర సృష్టించారని మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ బి. దస్తగిరి అభిప్రాయపడ్డారు. ఈ యాత్ర నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మండలంలోని అంగళ్లు చిన్నతట్టివారపల్లె, కురబలకోటలో వైఎస్సార్ విగ్రహాల ముందు కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. సర్పంచ్ పోరెడ్డి విశ్వారెడ్డి, నార్లపల్లె వాసుదేవరెడ్డి, ఆర్‌కె కృష్ణారెడ్డి, ఆదినారాయణ, ఆనందరెడ్డి, ఫజరుల్లా పాల్గొన్నారు.

ప్రజాసంకల్ప పాదయాత్ర వేడుకలు

తంబళ్లపల్లె: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్ప పాదయాత్ర పూర్తిచేసిన నాలుగు సంవత్సరాలు పూర్తి కావడంతో సోమవారం మండలంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఘనంగా వేడుకలు నిర్వహించుకున్నారు. వైఎస్సార్ సర్కిల్‌లోని మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలతో పూజలు చేసి నివాళులర్పించారు. కేక్ కట్‌చేసి పంచిపెట్టి ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చౌడేశ్వర్, అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, ఆర్‌బికె చైర్మన్ రెడ్డి మల్‌రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, కో–ఆప్షన్ సభ్యులు జమాల్‌బాషా, నాయకులు సురేంద్ర, బాలక్రిష్ణారెడ్డి, రెడ్డెప్పరెడ్డి, రామూర్తి, రఘునాథ్, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వాల్మీకిపురం: రోగులకు బ్రెడ్డు, పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు



కలకడలో కేక్ కట్‌చేస్తున్న ఎంపీపీ శ్రీదేవి తదితరులు



కురబలకోటలో సంబరాలు చేసుకుంటున్న వైఎస్సార్‌సీపీనాయకులు



తంబళ్లపల్లెలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

క్లుప్తంగా

ఎమ్మార్పీఎస్ మహాసభను జయప్రదం చేయండి

కేవీపల్లె : బెంగళూరులో ఈ నెల 11న నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ జాతీయ మహాసభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ దుద్దు రామకృష్ణ కోరారు. సోమవారం కేవీపల్లెలో ఎమ్మార్పీఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాసభకు పెద్ద ఎత్తున ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, అనుబంధ సంఘాల నాయకులు తరలి రావాలని పిలుపునిచ్చారు.

మార్కెట్ అభివృద్ధికి సహకరించాలని వినతి

బి.కొత్తకోట: అంగళ్లు–బి.కొత్తకోట మార్కెట్ యార్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేసి సహకరించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ డీఆర్ ఉమాపతిరెడ్డి మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని కోరారు. సోమవారం చైర్మన్, కమిటీ కార్యదర్శి కుమార్, డైరెక్టర్ వసంతరెడ్డిలు మంత్రిని కలిసి సత్కరించారు. తర్వాత అభివృద్ధి పనులు, నిధులకు సంబంధించిన నివేదికను మంత్రికి అందించారు.

ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు

మదనపల్లె సిటీ: స్థానిక దేవళంవీధిలోని శ్రీ ప్రసన్న వెంకటరమణస్వామి ఆలయంలో సోమవారం వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని ఆలయ హుండీ ఆదాయాన్ని లెక్కించారు. ఆలయ ఈఓ రమణ ఆధ్వర్యంలో లెక్కింపు జరిగింది. రూ.7,14,337 ఆదాయం వచ్చినట్లు ఈఓ తెలిపారు. దీంతో పాటు 170 గ్రాముల వెండి, 1 గ్రాము బంగారు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శశికుమార్, సిబ్బంది అంకన్న, అర్చకులు గోవర్ధనస్వామి పాల్గొన్నారు.

వన్‌టౌన్ ఇన్‌చార్జ్ సీఐగా సాదిక్‌అలీ



మదనపల్లె : మదనపల్లె వన్‌టౌన్ ఇన్‌చార్జ్ సీఐగా సాదిక్‌అలీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో వన్‌టౌన్ సీఐగా పనిచేస్తున్న ఈదురుబాషా సాధారణ బదిలీల్లో భాగంగా కడపకు బదిలీ కావడంతో కొంతకాలంగా ఆ పోస్టు ఖాళీగా ఉంది. దీంతో ములకలచెరువు సీఐగా పనిచేస్తున్న సాదిక్‌అలీకి వన్‌టౌన్ సీఐ ఇన్‌చార్జ్ బాధ్యతలను అప్పగిస్తూ జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆదేశాలిచ్చారు. ఆమేరకు ఆయన బాధ్యతలు స్వీకరించారు.

కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు

పెద్దతిప్పసముద్రం: సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలో ఎవరైనా కోడి పందేలు, పేకాట నిర్వహిస్తే చర్యలు తప్పవని ఎస్‌ఐ మధురామచంద్రుడు హెచ్చరించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గతంలో కోడి పందేలలో, పేకాటలో పట్టుబడిన 39 మంది నిందితులను బైండోవర్ చేసి తహసీల్దార్ విద్యాసాగర్ ఎదుట హాజరు పరిచామన్నారు.

ఎస్టీయూ డైరీల ఆవిష్కరణ

పెద్దతిప్పసముద్రం: ఎస్టీయూ మండల శాఖ రూపొందించిన 2023 సంవత్సర డైరీలు, క్యాలెండర్లను సోమవారం ఎంపీడీఓ గిరిధర్‌రెడ్డి, తహసీల్దార్ విద్యాసాగర్, ఏపీఎం సాంబశివ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. ఎస్టీయూ నాయకులు అశోక్‌రెడ్డి, సుధాకర్, ఖాదర్‌వలి, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు తదితరులపాల్గొన్నారు.

సమతుల ఆహారంతోనే ఆరోగ్యం

కలకడ : సమతుల ఆహారంతోనే ఆరోగ్యం సాధ్యమని డాక్టర్ కిషోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఎర్రకోటపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రదానమంత్రి సురక్షిత మాతృత్వ అభయాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు రక్త పరీక్షలు నిర్వహించారు. 34 మంది గర్భిణుల్లో 12మందిని హైరిస్క్‌గా గుర్తించి రక్తం పెంచుకోవాల,ని ప్రసవం కోసం పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేశారు.

మద్యం దుకాణాల తనిఖీ

పీలేరు రూరల్ : ప్రభుత్వ మద్యం షాపుల్లో పని చేస్తున్న సిబ్బంది విధిగా సమయపాలన పాటించాలని చిత్తూరు మద్యం డిపో ఎస్‌ఐ రామకృష్ణ శాస్త్రి అన్నారు. సోమవారం పట్టణంలోని పలు మద్యం షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన వేళలు పాటించాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

పీలేరురూరల్ : పీలేరు వాసవి క్లబ్ గ్రేటర్, వాసవి కపుల్స్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం సోమవారం స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. వా గ్రేటర్ అధ్యక్షుడిగా జూటూరు అరవింద్ బాబు, కార్యదర్శిగా ఆమూరి శివపనేష్, ట్రెజరర్‌గా గోవర్ధన్ ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే వాసవి కపుల్స్ అధ్యక్షుడిగా ఆమూరి మహిధర్ సెక్రటరీగా వెంకటసురేష్ బాబు, ట్రెజరర్‌గా ఆమూరి శంకర్ ప్రమాణ స్వీకారం చేశారు.

ముస్లిం మైనారిటీల అభివృద్ధే లక్ష్యం

పీలేరు : ముస్లిం మైనారిటీ అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్‌అహ్మద్, మాజీ ఎమ్మెల్యే జి.వి. శ్రీనాథరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో మైనారిటీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం ద్రోహిగా చంద్రబాబునాయుడు చరిత్రలో నిలచిపోయారని తెలిపారు. ఆయన అధికారంలో ఉన్నప్పుడు ముస్లిం మైనారిటీల సంక్షేమానికి చేసింది శూన్యమని పేర్కొన్నారు. మంగళవారం కలికిరిలో పలు అభివృద్ధికి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు ఉన్నాయని, ముస్లిం మైనారిటీలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకుడు సహదేవరెడ్డి, సర్పంచ్ హబీబ్‌బాషా, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు షఫీ, వైస్ ఎంపీపీ చలపతి, ఎంపీటీసీలు జోహార్, ఇబ్రహీం, మాజీ సర్పంచ్ హుమయూన్, మండల కోఆప్షన్ సభ్యుడు రెడ్డిబాషా పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ ఇక్బాల్‌అహ్మద్

ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు

రామసముద్రం: మండల కేంద్రంలోని రామసముద్రంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్‌ఐ రవీంద్రబాబు సోమవారం ఆయన తమ సిబ్బందితో దుకాణాదారులను, వాహనదారులను హెచ్చరించారు. రోడ్లపై విచ్చలవిడిగా నాలుగు చక్రాలు వాహనాలు , ద్విచక్రవాహనాలను పార్కింగ్ చేసి వచ్చిపోయే వాహనాలకు తీవ్ర అంతరాయంగా ఉండటంతో చర్యలు తీసుకోవాల్సి వచ్చిందన్నారు. నిబంధనలను తిరస్కరించి ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా వాహనాలు నిలిపితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారిపైన సహించేదిలేదన్నారు.



ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్న పోలీస్ సిబ్బంది

ప్రయాణికులకు మెరుగైన సేవలు

మదనపల్లె సిటీ: ప్రయాణికులకు ఆర్టీసీ మెరుగైన సేవలు అందిస్తున్నట్లు ఆర్టీసీ డిపో–1 మేనేజర్ మూరే వెంకటరమణారెడ్డి తెలిపారు. సోమవారం డిపో కార్యాలయంలో ఆదర్శ ఉద్యోగులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ స్పెషల్ బస్సు సర్వీసులను సాధారణ చార్జీలతో నడుపుతున్నట్లు పేర్కొన్నారు. ఆర్టీసీని ఆదరించాలన్నారు. డిసెంబర్‌లో ఈపీకె అధికంగా తెచ్చిన వైసీ శేఖర్, హేమావతి, సబ్జాన్, బి.ఎస్.మన్యంలను అభినందించి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. సీఐ రేవతి, ఎంఎఫ్ రవి, సిబ్బంది పాల్గొన్నారు.

4న తిరువణ్ణామలైకు బస్సు

మాఘపౌర్ణమి పురస్కరించుకుని ఫిబ్రవరి 4న మదనపల్లె నుంచి తిరువణ్ణామలైకు ప్రత్యేక అల్ట్రా డీలక్స్, ఎక్స్‌ప్రెస్ బస్సులు నడపనున్నట్లు 2వ డిపో మేనేజర్ ఆర్సీ నిరంజన్ తెలిపారు. అల్ట్రాడీలక్స్‌లో రాను పోను రూ.790, ఎక్స్‌ప్రెస్‌లో రూ.640 చెల్లించాలన్నారు.4న ఉదయం 9 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం మదనపల్లెకు చేరుకుంటుందన్నారు.

ప్రాథమిక దశలో గుర్తిస్తే కేన్సర్ నివారణ సాధ్యం

పీలేరు : ప్రాథమిక దశలో గుర్తిస్తే కేన్సర్ నివారణ సాధ్యమని జిల్లా ఎన్‌సీడీ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ శేషగిరిబాబు అన్నారు. సోమవారం స్థానిక చైతన్య డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు కేన్సర్ నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీల ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపే గర్భాశయ కేన్సర్ హ్యూమర్ పాపిల్లోమా వైరస్ (హెచ్‌పీవీ) వలన సంభవిస్తుందన్నారు. మంచి జీవనశైలి, ధూమపానం ఆపడం, వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవడం, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా కేన్సర్ భారిన పడకుండా ఉండవచ్చునన్నారు. హెచ్‌ఈ కొండయ్య, సీహెచ్‌వో ఆయేషా, ఏఎన్‌ఎం విజయకుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ శేషగిరిబాబు

పేద ప్రజల కోసమే జగనన్న పథకాలు

కేవీపల్లె : ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని జెడ్పీటీసీ గజ్జెల శృతి అన్నారు. జగన్ చేపట్టిన ప్రజా సంకల్పయాత్రకు నాలుగేళ్లు నిండిన సందర్భంగా మండలంలోని గర్నిమిట్టలో వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలతో నివాళులర్పించారు. అనంతరం గర్నిమిట్ట ఆర్‌బీకేలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్రలో ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకుని ప్రజల అభీష్టం మేరకు పథకాలు తీసుకొచ్చారని తెలిపారు. ఎన్నో సరికొత్త పథకాలతో అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్నారని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం మండల కన్వీనర్ గజ్జెల శీన్‌రెడ్డి, నాయకులు యల్లయ్య, హరి, ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

ఏడుగురు జూదరుల అరెస్ట్

పెద్దమండ్యం: మండలంలో ఏడుగురు జూదరులను సోమవారం అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ పి. వెంకటేష్ తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని పాపేపల్లెకు సమీపంలో చింతచెట్టు కింద జూదం జరుగుతున్నట్లు అందిన సమాచారం మేరకు సిబ్బందితో వెళ్లి దాడులు నిర్వహించినట్లు తెలిపారు. జూదరుల నుంచి రూ. 15,270 నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఇదిలా ఉండగా జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు జూదం, కోడిపందెం ఆడుతూ గతంలో పట్టుబడి కేసుల్లో ఉన్న 57 మందిని ఇప్పటివరకు బైండోవర్ చేసినట్లు తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఎక్కడైనా జూదం , కోడిపందెం నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

బి.కొత్తకోట: మండలంలోని గట్టు పంచాయతీలో పేకాట స్థావరంపై దాడులు నిర్వహించామని ఎస్‌ఐ రామమోహన్ సోమవారం తెలిపారు. దిన్నిమీదపల్లె సమీపంలోని పొలాల్లో పేకాడుతున్న ఐదుగురిని అరెస్ట్ చేసి వారి నుంచి రూ.26,830 నగదు స్వాధీనం చేసుకొన్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

12న ద్విచక్ర వాహనాల వేలం

పెద్దతిప్పసముద్రం: అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తూ పట్టుబడిన ద్విచక్ర వాహనాలను ఈ నెల 12న స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట వేలం నిర్వహించనున్నట్లు ఎస్‌ఐ మధురామచంద్రుడు తెలిపారు. ఆసక్తి ఉన్న వారు వేలంలో పాల్గొనవచ్చని ఎస్‌ఐ సూచించారు.

ఏఎంసీ మాజీ చైర్మన్ మృతికి నివాళి



నివాళి అర్పిస్తున్న పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి

పెద్దతిప్పసముద్రం: మండలంలోని పట్టెంవాండ్లపల్లి పంచాయతీ బాగేపల్లికి చెందిన భాస్కర్‌రెడ్డి సోమవారం మృతి చెందాడు. గతంలో ఈయన ములకలచెరువు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పని చేశాడు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బెంగళూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయం తెలిసి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఫోన్‌లో మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మదనపల్లి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ పరిశీలకుడు పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి, అధికార ప్రజా ప్రతినిధులు నివాళులు అర్పించారు.

42 మంది బైండోవర్

మదనపల్లె : సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాల్లో కోడిపందేలు, పేకాట, అక్రమసారా, కర్నాటక మద్యం విక్రయాలు చేయడంలో నేరచరిత్ర కలిగిన 42 మందిని బైండోవర్ చేసినట్లు వన్‌టౌన్ ఎస్‌ఐ హరిహరప్రసాద్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తహసీల్దార్ సీకే.శ్రీనివాసులు సమక్షంలో బైండోవర్ చేస్తున్న వ్యక్తులను హాజరుపరిచామన్నారు. అనంతరం సొంతపూచీకత్తుపై వారిని విడుదల చేశామన్నారు.

గుర్రంకొండ: మండలంలోని పలు గ్రామాలకు చెందిన 11 మంది పాతనేరస్తులను బైండో వర్ చేసినట్లు ఎస్‌ఐ దిలీప్‌కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సమాజంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే పాత నేరస్తులను గుర్తించి వారిని తహసీల్దార్ ఖాజబీ సమక్షంలో రూ. లక్ష విలువచేసే బైండో వర్ బాండ్లపై సంతకాలు తీసుకొన్నట్లు చెప్పారు.

అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ

బి.కొత్తకోట: ఆవాస ప్రాంత, పాఠశాలల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయడంపై ప్రాథమిక, ప్రాథమికోన్నత, హైస్కూళ్ల హెచ్‌ఎంలకు సోమవారం స్థానిక ఎమ్మార్సీలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంఈవో రెడ్డిశేఖర్ మాట్లాడుతూ 8వ తరగతి నుంచి విద్యార్థులకు వృత్తి విద్యను బోధించడం, సముదాయ ప్రాంగణ అభివృద్ధి, బాల్య వివాహాల నిషేధం, ఆర్‌బీసీల ఏర్పాటు, పాఠశాల గ్రాంట్ల వినియోగం తదితర అంశాలపై ప్రణాళిక నివేదికలు తయారు చేసి ఇవ్వాలని కోరారు. డీఆర్‌పీలు ఆదినారాయణ, శ్రీనివాసులు, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

జిల్లా ఫ్యాప్టో చైర్మన్‌గా జగన్‌మోహన్‌రెడ్డి



పీలేరు : అన్నమయ్య జిల్లా మొదటి ఫ్యాప్టో చైర్మన్‌గా జగన్‌మోహన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాయచోటీ యూటీఎఫ్ కార్యాలయంలో జరిగిన జిల్లా ఫ్యాప్టో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఇది వరకు ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడుగా ఉన్న పీలేరుకు చెందిన జగన్‌మోహన్‌రెడ్డి ఫ్యాప్టో చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తానని తెలిపారు. ఆయనకు పలువురు ఉపాధ్యాయులు అభినందనలు చెప్పారు.

మొరుసులకు బీసీ సర్టిఫికెట్లు ఇవ్వాలని వినతి

బి.కొత్తకోట: మొరుసుకాపులకు బీసీ–బీ కుల ధృవీకరణ పత్రాలను మంజూరు చేయాలని కోరుతూ ఆ సంఘ నాయకులు సోమవారం స్థానిక తహసీల్దార్ ధనుంజయకు వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వం మొరుసుకాపు రెడ్డి సామాజిక వర్గాన్ని బీసీ–బీగా గుర్తిస్తూ జీవో జారీ చేసిందని, ఆ మేరకు కుల ధృవీకరణ పత్రాలను మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ రవీంద్రకుమార్ రెడ్డి, టి.సదుం ఉపసర్పంచ్ మధుకర్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, ఎం.రమేష్‌రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, అమరనాథ్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

గడపగడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి

ములకలచెరువు/బి.కొత్తకోట: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి అన్నారు. సోమవారం ములకలచెరువు మండలం మద్దినాయునిపల్లె పంచాయతీలోని దారంవారిపల్లె, పక్కిరెడ్డిగారిపల్లె, నడింపల్లె, మద్దినాయునిపల్లె, బిస్సయ్యగారిపల్లె, యనుమలవారిపల్లె, ఎర్రమరెడ్డిగారిపల్లె, బూడిదగడ్డ, వెంగన్నగారిపల్లె, పొట్లేంగన్నగారిపల్లె, దాసిరెడ్డిగారిపల్లెల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. గత టీడీపీ పాలనలో చంద్రబాబును నమ్మితే నిలువనీడ లేకుండా పోయిందని, పక్కా గృహాల పేరుతో మోసం చేశారని ఎమ్మెల్యే ఎదుట మహిళలు గోడు వెళ్లబోసుకున్నారు. గత పాలనలో తమ కుటుంబాలకు ఎలాంటి ప్రయోజనం కలగలేదని చెప్పారు. దీనిపై ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలనలో ఇంటి నిర్మాణం చేపట్టిన వారికి బిల్లులు చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. చంద్రబాబు పెండింగ్‌లో పెట్టిన బిల్లులను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెల్లిస్తున్నారన్నారు. గత ఐదేళ్ల టీడీపీ పాలనలో నియోజకవర్గానికి మొక్కుబడి ఇళ్లు మంజూరు చేస్తే, ప్రస్తుతం 12,552 పక్కాగృహాలను పేదలకు మంజూరు చేశామని ఎమ్మెల్యే అన్నారు.

సమస్యలు ఆలకిస్తూ..

గ్రామాల్లో ప్రజలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా అక్కడికక్కడే పరిష్కారం కోసం అధికారులను ఆదేశించారు. గత ఎన్నికల్లో మెజార్టీ ఇచ్చి సీఎం జగన్‌ను ఆదరించారని, వచ్చే ఎన్నికల్లోనూ మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. గ్రామ సచివాలయాల పరిధిలో మంజూరైన నిధులు, చేపట్టిన పనులు, పరిష్కరించిన సమస్యలను గ్రామస్తులకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ సాయిలీల, జెడ్పీటీసీ మోహన్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ ఏవీ.గౌరీశంకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కోటిరెడ్డి మాధవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మధుసూదనరెడ్డి, సర్పంచులు కృష్ణమూర్తి, కుంచె జయచంద్రకుమార్, సునీత, విష్ణువర్ధన్ రెడ్డి, రాంబాబు, భీమిగాని నాగిరెడ్డి, మాజీ సర్పంచు కేశవరెడ్డి, ఎంపీటీసీ సుధాకర్, పీవీ.మల్లికార్జున రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, కుంచె శ్రీనివాసులు, విశ్వనాథ్, చాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.



దారంవారిపల్లెలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి

ఆరో తరగతి ప్రవేశానికి నవోదయ బ్రోచర్ విడుదల

మదనపల్లె సిటీ: మదనపల్లె జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరో తరగతి ప్రవేశ ప్రకటన బ్రోచర్‌ను సోమవారం జిల్లా విద్యాశాఖాధికారి రాఘవరెడ్డి ఆవిష్కరించారు. 6వ తరగతి ప్రవేశానికి ఈనెల 31 వరకు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. నవోదయ విద్యాలయంలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించి నాణ్యమైన, విలువతో కూడిన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. 6వ తరగతి ప్రవేశాలు కల్పించడానికి ప్రస్తుతం అయిదో తరగతి చదువుతునన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ పద్మావతి, అధ్యాపకులు వెంకటరమణ పాల్గొన్నారు.

55 అడుగుల జాతీయజెండా ఆవిష్కరణకు ఏర్పాట్లు

పీలేరు రూరల్ : స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంపై 55 అడుగుల జాతీయ జెండా ఆవిష్కరణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సర్పంచ్ డాక్టర్ హబీబ్‌బాషా తెలిపారు. సోమవారం పంచాయతీ కార్యాలయంపై క్రేన్ సాయంతో 55 అడుగుల ఇనుప స్తంభాన్ని ఏర్పాటు చేశారు. బుధవారం ఉదయం 10 గంలకు ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఈవో రెడ్డిప్రసాద్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, నాయకులు కాలనీ చిన్న, అబీద్, మునీర్, షామీర్ తదితరులు పాల్గొన్నారు.

గుట్టమీదపల్లెకు రోడ్డు సౌకర్యం కల్పించండి

మదనపల్లె : కోటవారిపల్లె పంచాయతీ గుట్టమీదపల్లెకు రోడ్డు సౌకర్యం కల్పించాల్సిందిగా గ్రామస్తులు సోమవారం ఆర్డీఓ ఎం.ఎస్.మురళికి వినతి పత్రం సమర్పించారు. ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం సబ్‌కలెక్టరేట్‌లో నిర్వహించే స్పందనలో ప్రజలు పలురకాల సమస్యలపై వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా గుట్టపల్లె గ్రామస్తులు గ్రామానికి రోడ్డు సౌకర్యం లేకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో ఆస్పత్రికి రావాలన్నా, పిల్లలు చదువుకునేందుకు బడికి వెళ్లాలన్నా ఇబ్బందులు పడుతున్నామన్నారు. గ్రామం నుంచి రోడ్డు వరకు సుమారు 4కి.మీ. దూరం ఉందని, తమకు రోడ్డు సౌకర్యం కల్పించాల్సిందిగా వేడుకున్నారు. మున్సిపాలిటీలో జరిగిన స్పందన కార్యక్రమంలో పట్టణంలోని గౌతమీనగర్ చీకలగుట్టకు చెందిన మహిళలు తాగునీటి సమస్యపై మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి, కమిషనర్ ప్రమీలకు ఫిర్యాదు చేశారు.

108లో ప్రసవం

మదనపల్లె : మండలంలోని మాలేపాడు కొత్తూరుకు చెందిన శ్రీనివాస్ భార్య జె.శిరీషా(23) సోమవారం వేకువజామున పురిటినొప్పులతో బాధపడుతుండగా, ఆమె భర్త 108కు సమాచారం అందించారు. గ్రామానికి చేరుకున్న 108 అంబులెన్స్‌లో శిరీషాను మదనపల్లె ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తరలిస్తుండగా.. మార్గంమధ్యలో నొప్పులు అధికమవడంతో కాన్పు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. శిరీషాకు ఈఎంటీ శశికళ ధైర్యం చెపుతూ అవసరమైన చికిత్సలు అందించడంతో అంబులెన్స్ వాహనంలోనే సాధారణ కాన్పులో పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది.

